


# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 25 మార్చి | 2024 | పేజీలు: 7


## వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణం





**హుజూర్ నగర్,మార్చి24,మనంన్యూస్:** స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో పాల్గుణ మాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం వేణుగోపాలస్వామి వారికి కళ్యాణం వైభవంగా జరిగింది. పాతః కాలంలో ఉభయ దేవేరులైన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారిని మండపంలో వేంచేసి కళ్యాణ తంతును వేదోక్తంగా అర్చకులు నిర్వహిం చారు. మొదట గాంధీ పార్కు, కనకదుర్గ దేవాలయం మీదుగా ఆలయం వద్దకు మేళ తాళాలతో, హరినామ సంకీర్తనతో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం సీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వా మిని, గోదాదేవిని, వేణుగోపాలస్వామివారిని ఒకే వేదికపై అధిష్టింపజేసారు. మొదట **మిగతా 2లో...**

## నల్లగొండ, భువనగిరి ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసిన బిఆర్ఎస్ బాస్ కెసిఆర్

- నల్లగొండ నుండి కంచర్ల కృష్ణారెడ్డి భువనగిరి నుండి క్యామ మల్లేష్‌ల పేర్లు ఖరారు
- నల్గొండ నుండి ఓసి, భువనగిరి నుండి బీసీ అభ్యర్థికి అవకాశం
- అభ్యర్థుల విషయంలో ఆచితూచి అడుగులేసిన కేసిఆర్
- ఉమ్మడి జిల్లాలో అభ్యర్థుల ఎంపిక ఉత్కంఠకు తెర



కంచర్ల కృష్ణారెడ్డి



క్యామ మల్లేష్

**నలగొండ ,మార్చి 24 (మనం ప్రతినిధి):** ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని నల్లగొండ భువనగిరి లోక్సభ స్థానాలకు మాజీ సీఎం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అభ్యర్థులను ఎంపిక చేశారు. నల్గొండ నుండి నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సోదరులు కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి నుండి ఇబ్రహీంపట్నంకు చెందిన బీసీ నేత క్యామ మల్లేష్ పేర్లను మాజీ సీఎం కేసీఆర్ ఖరారు చేశారు. ఎన్నో రోజుల నుండి ఉమ్మ డి నల్గొండ జిల్లాలోని బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక కొరకు ఉత్కంఠ నెలకొని ఉన్నది. నల్గొండ నుండి భువనగిరి నుండి ఎవరు పోటీ చేస్తారని ఉత్కంఠకు కేసిఆర్ తెరలేపారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని 10 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. దీనితో పాటు నల్గొండ భువనగిరి లోక్ సభ స్థానాలకు కూడా ఎంపీ అభ్యర్థులను ఖరారు చేశారు.

**నల్గొండ ఎంపీ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి**

నల్గొండ ఎంపీ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో 4 అసెంబ్లీ నియోజకవర్గాలు నల్గొండ జిల్లాలో, సూర్యాపేట జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలోని నల్గొండ మిర్యాలగూడ దేవరకొండ నాగార్జునసాగర్ సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్ కోదాడ సూర్యాపేట నియోజకవర్గాలు ఉన్నాయి. నల్గొండ ఎంపీ అభ్యర్థిగా నల్గొండ మాజీ **మిగతా 2లో...**

## ప్రశాంత వాతావరణంలో హెూలీ జరుపుకోవాలి

- సంప్రదాయ రంగుల ఉపయోగం ఆరోగ్యకరం
- ఎదుటి వ్యక్తులకు ఇబ్బంది కలిగించవద్దు
- జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి రాహుల్ హెడ్డే



**సూర్యాపేట మనం ప్రతినిధి:** హెూలీ పండుగ ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెడ్డే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ మద్యం సేవించి వాహనాలకు నడపరాదని ప్రమాదాలకు దూరంగా ఉండాలి, తెలిపారు ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు, సంప్రదాయ రంగులు ఉపయోగించడం వలన ఆరోగ్యకరమన్నారు ఇతర వ్యక్తులను ఇబ్బందులు కలిగించకుండా హెూలీ వేడుకలను జరుపుకోవాలి, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా పండుగ జరుపుకోవాలి అన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు సూచించారు నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి ఎస్పి తెలియజేశారు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంటుందని తనిఖీలు నిర్వహిస్తాం, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు.

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తహత్య

3లో



## వేసవికాలంలో మహిళ ఫుట్బాల్ లీగ్స్ కాంపిటీషన్స్

- ముమ్మరంగా కొనసాగుతున్న చత్రపతి శివాజీ ఫుట్బాల్ లీగ్స్

2లో

## విద్యా వ్యవస్థ బాగు కొరకు నూతన ప్రభుత్వం దృష్టి సారించాలి

- 10 సంవత్సరాలలో పాఠశాల విద్యానిలక్ష్యానికి గురికాబడింది
- పాఠశాల విద్యలో ప్రమాణాలు తగ్గాయి
- అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎమ్మెల్సీ





**నల్గొండ మార్చ్ 24(మనం ప్రతినిధి):** టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు గారి అధ్యక్షతన లియుటిఎఫ్ వ్యవస్థాపకులు అమరజీవి అప్పారి వెంకటస్వామి గారి వర్ధంతి సభలి సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యమం - నేటి సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన సదస్సులో గౌరవ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రధాన వ్యక్తగా హాజరైనారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో పాఠశాల విద్య పూర్తిగా నిర్లక్ష్యానికి గురికాబడిందని, పాఠశాల విద్యలో ప్రమాణాలు తగ్గిపోయాయని ఆరోపించారు. నూతన ప్రభుత్వం విద్యాశాఖ పై దృష్టి కేంద్రీకరించి, మెరుగైన విద్య కొరకు విద్యాశాఖను పునః సమీక్షించాలని కోరారు. అమరజీవి అప్పారి వెంకటస్వామి లాంటి నాయకులు నిస్వార్థమైన సేవలు అందించడం వలనే నేడు ఉపాధ్యాయులు మెరుగైన వసతులు అనుభవిస్తున్నారని తెలిపారు. మరొక వక్త టిఎస్యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య గారు మాట్లాడుతూ కేంద్ర **మిగతా 2లో...**

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తహత్య

- ప్రియుడు,కిరాయు హంతకులతో కలిసి హతమార్చిన భార్య
- భార్యతో పాటు నలుగురు నిందితులు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి కె. శివరాంరెడ్డి

**నల్గొండ మర్చి 24(మనం ప్రతినిధి):** కట్టంగూరు గ్రామానికి చెందిన వనం ఈశ్వర్‌ను ఈనెల 17న తిప్పర్తి మండలం అని శెట్టి దుప్పలపల్లి గ్రామ శివారులో కాళు చేతులు కట్టేసి చంపి వ్యవసాయ బావిలో పడేసిన సంఘటన పోలీసులు కేసును సేధించి ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో డి.ఎస్.పి శివరామరెడ్డి వివరాలు వెల్లడించారు. 2015సం.రంలో మృతడు అయిన వనం ఈశ్వర్ టేకుమట్ల గ్రామం సూర్యాపేట మండలంనకు చెందిన దాసరి ఎల్లయ్య కూతురు నేరస్థురాలు అయిన నవ్యతో కుల పెద్దల సంప్రదాయం ప్రకారం వివాహం జరిగింది. వారికి ఒక పాప 4సం.లు, ఒక బాబు 2సం.రాలు, సంతానం కలిగినారు. గతంలో భార్యా భర్తల మధ్య తరుచూ గొడవలు జరిగేవి, ఇట్టి విషయంలో పెద్దమనుష్యులు పంచాయతీ కూడ చేసిన తరువాత కొన్ని రోజులు మంచిగానే ఉన్నారు. ఇదే క్రమంలో తన ఇంటి ప్రక్కన వైన్స్‌షాపులో పని చేసేటువంటి ఏ-2: కానుగు సతీష్‌తో నవ్యకు పరిచయం ఏర్పడి, అక్రమ సంబండానికి దారి తీసినది. ఈ విషయం కొద్ది రోజుల తరువాత నవ్య భర్త మృతుడుకు తెలియడంతో భార్యాభర్తల మధ్య గొడవలు ఎక్కువగా జరుగుతుండేవి. నవ్య అక్రమ సంభందం మనసులో పెట్టుకుని ఈశ్వర్ నవ్య తరచుగా కొట్టడం, దానికి తోడు నవ్య-సతీష్‌లు వారి అక్రమ సంబందాన్ని మానుకోలేకపోవడం, నవ్య, తన ప్రియుడు అయిన సతీష్‌తో తమ మధ్య అక్రమ సంబంధం కొనసాగాలంటే తన భర్తను ఎలాగైనా చంపమని ప్రియుడు సతీష్‌తో చెప్పగా నువ్వు బాధపడకుని భర్తని చంపి మన మధ్య అడ్డు తోలిగించుకుందాం అని ఆమెతో చెప్పాడు. తన




భర్త ను చంపడానికి ఎవరినైనా డబ్బులకు మాట్లాడుకో అని చెప్పినది. ప్రియుడి దూరపు బంధువు ఏ-3 నక్క వీరాస్వా మి అశోక్ లేలాండ్ గూడ్స్ బండిపై డ్రైవరు. అతనితో అప్పుడప్పుడు ఆమె ప్రియుడు బండిపై వెళ్ళేవాడు, అందాజ 15 రోజుల క్రితం తన అక్రమ సంబంధం గురించి చెప్పి ఎలాగైనా నవ్య భర్త అయిన ఈశ్వర్‌ను చంపి వారి మధ్య అడ్డు తొలగించుకోవాలి అనుకుంటున్నా విషయం చెప్పాడు. చంపడానికి నక్క వీర స్వామి ఒప్పుకుని, తనకు తెలిసిన వారితో కలిసి చంపుటకు రెండు లక్షల రూపాయలు ఒప్పందం చేసుకున్నాడు. భర్తను హత్య చేయడానికి తన రెండు తులాల బంగారపు తాడును సతీష్ కు ఇచ్చినది. డ్రైవర్ వీరస్వామికి తెలీసిన ఏ -4 ధనవత్ హనుమా నాయక్, ఏ -5 ధనావత్ సాయి లతో ఈశ్వర్‌ను చంపే విషయం చెప్పి అందుకు తనకు సహాయం చేయమని చెప్పగా, వారు ఒప్పుకొనగ వారితో, ఈశ్వర్‌ను చంపుటకు 40,000/-రూ,,లకు ఒప్పందం చేసుకున్నాడు.

**ఈశ్వర్ హత్య ఇలా**

మృతుని పరిచయం చేసుకోవడానికి ఈనెల 16న ఉదయం 9 గంటల సమయంలో నక్క వీరస్వామి బస్ ఎక్కి కట్టంగూర్ వచ్చి కలిమెరా రోడ్డు సెంటర్ సతీష్‌ను కలిసి, ఈశ్వర్ గురించి వేచి చూస్తుండగా, ఇంతలో ఈశ్వర్ తన భార్యా పిల్లలతో కలసి తన బండిపై టేకుమట్ల వెల్లుచుండగా వీరాస్వామి, కానుగు సతీష్‌లు బండిపై వెనకాల వెళ్ళినారు, నకిరేకల్ దాటిన తరువాత ఈశ్వర్ బండి ఆగిపోవడంతో నవ్యను తన పిల్లలతో సహ ఆటోలో పంపినాడు. వెనకాల వస్తున్న నిందితులు దూరంగా దించి హత్య చేయ వాలసినది అతడినే అని చెప్పి అక్కడ నుండి వెళ్లిపోయినాడు. వెంటనే నక్క వీర స్వామి, ఈశ్వర్ దగ్గరకు వెళ్ళి, అతని బండి బాగు చేయుటకు సహాయపడి పరిచయం పెంచుకుని, ఈశ్వర్‌ను నకిరేకల్‌లో వైన్స్‌లో బీర్ తాపించి మాయమాటలు స్నేహం చేసుకొని ఈశ్వర్ ఫోన్ నంబర్ తీసుకున్నాడు, ఆ రోజూ రాత్రి ఈశ్వర్ తన ఇంటికి వెళ్ళి పడుకున్నాడు. తరువాత సతీష్,నక్క వీరస్వామి కలిసి కట్టంగూర్‌లోనే పడుకుని కారులో ఈశ్వర్‌ను ఎక్కడికైనా తీసుకోవెళ్ళి గొంతు పీసీకి లేదా తాడుతో మెడ చుట్టూ చుట్టి ఊపిరాడకుండా చేసి చంపి ఎక్కడైనా బావిలో పడవేద్దం అని పథకం వేసుకున్నారు. ఈనెల 17న సూర్యపేటకు వెళ్ళి టీఎస్ -05- ఈ ఎస్ -4687 నంబర్ గల కారును కిరాయికి తీసుని కట్టంగూర్ వచ్చి, వీర స్వామి, మృతునికి ఫోన్ చేసి కారులో నల్గొండ వరకు వెళ్దాం రమ్మని పిలవడంతో ఉదయం 11 గంటల సమయంలో మృతుడు కారులో ఎక్కించుకొని నకిరేకల్ మీదుగా నల్గొండకు వెళ్ళినాడు. ముందుగానే స్నేహితులు అయిన ధనవత్ హనుమా నాయక్, ధనావత్ సాయి అనువారిని బస్సులో నల్గొండ రమ్మని చెప్పి. వీరాస్వామి మృతుణ్ణి తీసుకొని కారులో నల్గొండ వచ్చి బస్ స్టాండ్ దగ్గర ధనవత్ హనుమా నాయక్, ధనావత్ సాయి కలిసి, వారిని కారులో ఎక్కించుకుని, మృతుణ్ణి, నల్లగొండ నుండి కట్టంగూర్ రోడ్డులో తీసుకోవెల్లుచు మార్గమద్యంలో 1.30 గంటల సమయంలో దండెమ్‌పల్లి గ్రామ శివారులో వచ్చేసరికి ముందు కూర్చున్న మృతుడి మెడకు వెనుక సీటులో కూర్చున్న ధనవత్ హనుమా నాయక్, ధనావత్ సాయిలు ముందుగానే తమతో పాటు తెచ్చుకున్న పూరికోసా తాడు వెనకాల ఈశ్వర్ మెడకు గట్టగా బిగించి, ఊపిరాడకుండా చేసి, మృతుని చంపి, శవాన్ని ఎవరికి అనుమానం రాకుండా మద్యాహ్నం 2.30 గంటల సమయంలో అదే కారులో ముగ్గురు కలిసి మృతుడి శవాన్నిఅనిశెట్టి దుప్పలపల్లి దగ్గర బావి వద్దకు తీసుకోవెళ్ళి వ్యవసాయ బావిలో పడేశారు.

నేరస్థుల వద్ద నుండి ఒక కారు, 2 తులాల బంగారు గొలుసు, రెండు మోటార్ సైకిల్ లు ,20 వేల నగదు,5 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును ఛేదించిన శాలిగౌరారం ఎస్పై సి. శ్రీనివాస్ రెడ్డి,తిప్పర్తి యస్.ఐ రాజు, సిబ్బంది ముజీబ్, రాజీవ్, సురేశ్, ఖలీల్ లను డిఎస్పీ అభినందించారు.

## భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌లకు విప్లవ జోహార్లు!



**కోదాడ,మార్చి 24(మనం న్యూస్):**కొమరబండ గ్రామంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 93వ,వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ యువకిశోరాలు భగత్ సింగ్ రాజగురు సుఖదేవులని,భరతమాత స్వేచ్ఛా సంకెళ్లను తెంచ 23 సంవత్సరాల చిన్నవయసులోనే చిరునవ్వుతో ఊరి కొయ్యలు ముద్దాడి పోరాట స్ఫూర్తిని రగిలించిన అరుణ తారలు అని కొనియాడారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో నేటికీ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. కులాల పేరుతో మతాల పేరుతో ప్రజలను విభజించి విద్వేషాలను రెచ్చగొట్టి తాము అధికారంలోకి రావడం కోసం అడ్డదారులు తొక్కుతున్న పరిస్థితి ఉందన్నారు.సంపన్న వర్గాలకు బహుళ జాతి కంపెనీలకు దేశ సంపదను తాకట్టు పెట్టి ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక మతోన్మాదఫాసిస్టు విధానాలపై భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల వెంకన్న, ప్రతాప్,కామల్ల సైదులు,జానయ్య, మద్దెల అశోక్,రాజారావు,అనంతరావు, శంకర్,బుచ్చిబాబు, శ్రీను, సింహాద్రి, నరేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలి




**నాగార్జున సాగర్ మార్చి24మనం న్యూస్:** పర్యావరణం పై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి నేచర్ క్యాంపులు దోహదపడ తాయని జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మిపతి అన్నారు. గురువారం నాగార్జునసాగర్ యూత్ హాస్టల్లో నేచర్ క్యాంపు ముగింపు సమావేశంలో వనంలక్ష్మీ పతి,రాష్ట్ర యన్.జి.సి. ప్రతినిది ఎం. రాజశేఖర్ మాట్లాడుతూ పర్యావరణము పై అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వ పర్యావరణ అడవుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ - తెలంగాణ రాష్ట్ర జాతీయ హరిత దళాలు హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నేచర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంప్‌లో మొత్తం 5 పాఠశాలల నుండి 50 మంది విద్యార్థులు గత 2 రోజుల నుండి పాల్గోంటున్నారని అన్నారు. రోజు రోజుకు అడవులు విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల జంతువులు, అందమైన పక్షులు, కీటకాలు-అంతరించి పోతున్నాయన్నారు. వాతవరణంలో కార్బన్ డయాక్సైడ్ శాతం పెరగడం వల్ల చుట్టు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయన్నారు. పరిసరాల గాలి, నీరు, నేల విపరితంగా కాలుష్యానికి గురవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల గైడ్ ఉపాద్యాయులు జి.రమాదేవి, ఆలివేలు, ఆకుల సునీత, సిహెచ్. చంద్రకళ,విద్యార్థినిలు పాల్గున్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్‌దేవ్‌లు నేటి తరానికి ఆదర్శం




**నల్గొండ-మార్చు 24 (మనం న్యూస్):** భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల జీవితాలు నేటి తరానికి ఆదర్శనీయమని యోజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మనీ మద్య పరమేష్ రాజ్ అన్నారు. మహాత్మగాంధీ యూనివర్సిటీ ఆవరణలో యూత్ కాంగ్రెస్ & ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ సుకుదేవ్, రాజ్ గురు వర్ధంతి నిర్వహించారు, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మనిమద్దే పరమేష్ రాజ్ మాట్లాడుతూ బ్రిటిష్ తెల్ల దొరలకు వ్యతిరేకంగా, పరాయి పాలన నుండి విముక్తి కోసం, భారతదేశపు స్వతంత్రం కోసం అతి చిన్న వయసులోనే 23 సంవత్సరాల్లోనే ఉరికంబాన్ని ముద్దాడిన గొప్ప విప్లవ పోరాట యోధుడు భగత్ సింగ్, ఈ దేశంలో ఈ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి అక్రమాలను అరాచకాలు స్వేచ్ఛ లేని జీవితాలను స్వేచ్ఛకై స్వతంత్ర భారతదేశంలో స్వేచ్ఛ భావ ప్రకటన కోల్పోతున్న సందర్భం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు బైరు ప్రసాద్ గౌడ్, నరేంద్ర వర్మ, సాయి తేజ, సర్దార్ నాయక్, యూకేష్, వికాస్ పాల్గొన్నారు.

## ఘనంగా మ్రాను కొమ్మల ఆదివారం

**నాగార్జునసాగర్ మార్చి 24 మనం న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సెయింట్ జోసఫ్ చర్చిలో గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మ్రాను కొమ్మల ఆదివార వేడుకలు అత్యంత వైభవంగా జరిపారు. ఈ సందర్భం గా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మొదట యేసు క్రీస్తు శిలువతో పాటు భక్తులు కొబ్బరి ఆకులు పట్టుకుని భక్తి గీతాలు అలపిస్తూ దేవాలయం చుట్టూ హొసాన్న స్వామికి సతతం అంటూ పాట పడుతూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



చర్చి పెద్దలు అంతయ్య, బోనాల ఫ్రాన్సిస్, దేవరెడ్డి సిస్టర్ అన్నమ్మ బాలట్రీజా,క్లారా పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా సోమశంకర్



**చండూర్ మార్చ్ 24 (మనం న్యూస్):** బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా చండూరు పట్టణ కేంద్రానికి చెందిన సోమశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు వంగూరీ, రాఖి, ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, నల్లగొండ జిల్లాలో బీజేవైఎం బలోపేతానికి సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు, తన నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడికి వంగూరి రాఖి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్‌కి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులుకి బిజెపి జిల్లా నాయకులు కోమటి వీరేశంకి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరికి, రైతు సేవ సహకార సంఘం బోడ ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎస్సీ మోర్చా ఇంచార్జ్‌గా మాస శ్రీనివాస్



**చిట్యాల, మార్చ్ 24(మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ మోర్చా ఇన్చార్జిగా మాస శ్రీనివాస్ ను నియమించినందుకు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్సీ మోర్చా ఇంచార్జి గంగిడి మనోహర్ రెడ్డికి, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య కి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్ కి, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ కి, నా నియమాకానికి సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని మాస శ్రీనివాస్ అన్నారు.

## బిజెపి తీర్థం పుచ్చుకున్న తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అంజి యాదవ్



**కోదాడ,మార్చ్ 24 (మనం న్యూస్):** తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ ఆదివారం హైదరాబాదులోనే బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి కండువా కప్పుకొని బీజేపీలో చేరినానని అంజి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించానని ఈ సందర్భంగా తెలిపారు. కోదాడ ప్రాంతానికి ఇంకా ఎంతో చేయాలని ఉద్దేశంతో జాతీయ పార్టీలో చేరినట్లు తెలిపారు.కోదాడ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభివృద్ధితో పాటు ప్రజలకు తోడుగా ఉంటూ వారి యొక్క సమస్యలపై అధికార పార్టీ తో పోరాటం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి వెంట జాయిన్ అయినవారు ఎం.వెంకటేష్ బాబు,ఎన్ వికాస్ రెడ్డి,రాజశేఖర్ నాయుడు,కే శ్రీను,ఉపేందర్, కతిమాల వెంకన్న,ఏ కిషన్ నాయక్,కే శ్రీను,ఎన్ హరీష్,వాడకొప్పుల నవీన్ తదితరులు పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు భాగ్యరెడ్డి, కనగాల నారాయణ, వి శ్రీనివాసరావు,పిచ్చయ్య,బి శ్రీనివాస రావు, రాధాకృష్ణ, సతీష్, సత్యనారాయణ,దాసు తదితరులు ఉన్నారు.

## శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**భువనగిరి, మార్చి 24 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు 'పల్లె పల్లెకి వైద్యం' కార్యక్రమంలో భాగంగా 106వ ఉచిత వైద్య శిబిరం రుస్తాపూర్ గ్రామం నందు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నందు డాక్టర్ రాజ్ కుమార్ గ్రామ ప్రజలకు బిపి, షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక సమస్యలు గురించి వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వైద్య విధానాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని తీసుకోవలసిన తగు జాగ్రత్తలను కూడా గ్రామ ప్రజలకు వివరించారు. ఈ వైద్య శిబిరం నందు బిపి, షుగర్, ఎముకల దృఢత్వం, నరాల బలహీనత మొదలగు వాటికి సంబంధించిన పరీక్షలను నిర్వహించి గ్రామ ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరం నందు డాక్టర్ చావా రాజ్ కుమార్, డాక్టర్ చావా అశ్లేష ఆసుపత్రి సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం నందు 150 మందికి పైగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు.

# ముస్లిం కుటుంబాలకు బాసటగా 'మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్'

- రంజాన్ పండుగ సందర్భంగా కిట్ల పంపిణీ అభినందనీయం
- యువత సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి
- హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్





**మిర్యాలగూడ మార్చి 24 (మనం న్యూస్) :** పవిత్ర రంజాన్ మాసంలో పలు ముస్లిం కుటుంబాలకు మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు బాసటగా నిలవడం ఆదర్శనీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు హమీద్ షేక్ చేతుల మీదుగా రైస్ మిల్లర్లు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు. సర్వమత సమానత్వాన్నీ, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో కొన్ని ముస్లిం కుటుంబాలకు తమ వంతుగా సాయమందిస్తున్నారని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ఆదుకున్నారని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో సహృద్భావంతో, సేవానిరతితో అనేక మంది యువతలో ఆర్యవైశ్యులు స్ఫూర్తి నింపారని అన్నారు. తాజాగా, 15 ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారని చెప్పారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పాలకమండలి తరపున హమీద్ షేక్ ముస్లిం సోదరసోదరీమణులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. భక్తి శ్రద్ధలతో ప్రతీ ఒక్కరూ నెలరోజుల పాటు రంజాన్ ఉపవాస దీక్షలను చేపట్టాలని, ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్థించాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మసూద్, గబ్బార్, అహ్మద్, నబీ, జానీపాషా, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం టెట్ ఎగ్జామ్ ఫీజులను తగ్గించాలి

- పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రరావ్




**హుజూర్ నగర్,మార్చి24,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని ఆదివారం హుజూర్ నగర్ శ్రామిక భవన్ లో పీడీఎస్ యూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చందద్రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చందద్రావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా కొన్ని లక్షల మంది నిరుద్యోగ టీచర్ ఎలిజిబెలిటీ టెస్ట్ (టెట్), డిఎస్సి అభ్యర్థులు ఉన్నారు. గతంలో టెట్ పరీక్షలకు సంబంధించి పేపర్-1 కి ఫీజు రూ. 200 , పేపర్-2కి రూ.200 మొత్తం కలిపి 400 రూపాయలు మాత్రమే ఉండేవి. కానీ ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫీజులను రెండు పేపర్లకి కలిపి 1600 రూపాయలు భారీగా పెంచారు. ఇది టెట్ అభ్యర్థులకు చాలా బాధాకరమైన విషయం. దీని వలన రాష్ట్రం లోని అభ్యర్థులకు ఆర్థికంగా భారీగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా పేద, మధ్య తరగతి అభ్యర్థులు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఎక్కువగా ఉంది. కాబట్టి తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద , బడుగు బలహీన వర్గాల అభ్యర్థులు ఆర్థికంగా నష్టం జరగకుండా భారీగా పెంచిన టెట్ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించి ఆ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ)గా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల అభ్యర్థులను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని , దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ జిల్లా నాయకులు జాడి విలాస్ , దుర్గం కొటేశ్వర్ శ్యామ్‌లు పాల్గొన్నారు.

## పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత



**మాడుగుల పల్లి మార్చి 23 (మనం న్యూస్):** నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన నకరికంటి వెంకన్న దురదృష్టత శాతం ఈ మధ్యకాలంలో గుండెపోటుతో మరణించడం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు మరియు ఒక కుమారుడు ఉన్నారు. వారి కుటుంబానికి తండ వెంకన్న ఆధ్వర్యంలో వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. తది అనంతరం ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ఆర్థిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నటువంటి తొండ వెంకన్నను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒంటెపాక వినయ్ , బొంగరాల కిరణ్, బొంగరాల మహేందర్ గుడుగుంట్ల మనోజు , తదితరులు పాల్గొన్నారు.

## అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ మార్చి 24 (మనం న్యూస్):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అలోచన విధానాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ బడుగు బలహీనవర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అదేవిధంగా మిర్యాలగూడ నియోజకవర్గ పురోగతికి అందరం కలిసి పనిచేద్దామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన మిర్యాలగూడ పట్టణ కమిటీనీ శనివారం రాత్రి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమిటీకి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. అన్ని వర్గాలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు దైద సత్యం, కత్తుల సూర్యనారాయణ, ఉబ్బపల్లి కాశయ్య, గౌరవ సలహాదారులు ఆకారపు రాములు, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మిర్యాలగూడ కన్వీనర్ కోట విజయ్, జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ సాంస్కృతిక కార్యదర్శి రేవూరి వీర ప్రతాప్, నూతన అంబేద్కర్ యువజన సంఘం కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడిరెక్క మట్టయ్య, పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ రాంనాగయ్య, పోలేపాక సురేందర్, ఉపాధ్యక్షులు జన్నపాల శ్రీనివాస్, కొమ్మరాజు వెంకన్న, నందిపాటి నరేష్, దైద రాందాస్, కార్యదర్శులు మ్రి జోజి, అశోక్ రాథోడ్, పరంగి సైదులు, దైద రాజీవ్, కొత్తపల్లి సైదులు, కోశాధికారి అవిరెండ్ల సందీప్, క్రీడా కార్యదర్శి కేసరపు శంకర్, పందిరి పరుశురాములు, ఎస్.కె రోహిద్, కత్తుల అవినాష్, సోషల్ మీడియా కన్వీనర్ దైద శరత్ కుమార్, పరంగి వెంకట్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుముల కొండలు, ఉబ్బపల్లి శివ, నరసింహా, పవన్, రాజ్ కుమార్, శ్రీకాంత్, గోపి, మహేష్, చింటు, సైదులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాల మహానాడు సంఘం నేతలు

- **పెద్దపల్లి, నాగర్ కర్నూల్ ఎంపీ సీట్ల కేటాయింపు పై కృతజ్ఞతలు**



**మిర్యాలగూడ మార్చి 24 (మనం న్యూస్) :** మాలల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం రాష్ట్ర మాల సంఘాల జేఏసీ అధ్యక్షుడు చెరుకు రామచందర్ తో కలిసి జేఏసీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రెసిడెంట్ రామచందర్, సభ్యులు తాళ్లపల్లి రవి మాట్లాడారు. పెద్దపల్లి, నాగర్ కర్నూల్ సీట్లను మాలలకు కేటాయింపుపై కృతజ్ఞతలు చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నామినేటెడ్ పదవులలో జేఏసీ సభ్యులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మాలల భవనం నిమిత్తం హైదారబాద్‌లో ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. భాగ్యరెడ్డి వర్మ కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలన్నారు. సుమారు 20 డిమాండ్లతో కూడిన వినతి పత్రం చేసినట్లు తెలిపారు. వారి వెంట కన్వీనర్ నల్లాల కనుక రాజు, వర్కింగ్ చైర్మన్లు బేర బాలకిషన్, గుడిమల్లే వినోద్, వైస్ చైర్మన్లు నాను, ఎ.రాజ్ కుమార్, కో కన్వీనర్ మద్దెల ప్రభాకర్, యంబే వినోద్ కుమార్, గ్రేటర్ చైర్మన్ ఉత్తం సుమన్, వర్కింగ్ చైర్మన్ సత్యనారయణ, పాలడుగు శ్రీనివాస్ రాజు, చెన్నేశ్వర్ ఉన్నారు.

# కులమతాలకు అతీతంగా జరుపుకునే వేడుక హోలీ: ఇమ్మడి



**సూర్యాపేట మనం ప్రతినిధి:** కుల మతాలకతీతంగా జరుపుకునే ఏకైక పండుగ హోలీ అని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య అన్నారు. ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో సంతోషాలను ఇస్తుంద న్నారు ప్రజలు సప్తవర్ణాలతో నిండి శోభిల్లాలని. ఇంద్ర ధనస్సులోని రంగులు ఇంటింటా వసంతంగా కురిసే ఆనందాల వేడుక హోలీ మాత్రమేనని గుర్తు చేశారు ప్రశాంత వాతావరణంలో సహజ రంగులతో హోలీ ఆడుకోవాలని ప్రజలకు సూచించారు అదేవిధంగా ప్రతి ఒక్కరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

# యాదయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత



**ఆత్మకూరు(ఎం), మార్చి 24( మనం న్యూస్):** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సుధీర్ఘ కాలంగా స్వీపర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎలిమినేటి యాదయ్య (మీసాల) అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి పార్థీవ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మృతుడి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి యాస అంజమ్మ, శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండెగానీ ఐలయ్య, పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం, రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి, నాయకులు కొండపల్లి ముత్యాలు, జన్నాయికోడె యుగేందర్, రంగ శ్రీను, దేవరకొండ రాము, కోరే మల్లేష్, చెరుకు శ్రీను, రాగటి సత్యనారయణ, ఎలగందుల శ్రీను, గుండెగానీ కిరణ్, లోడి నిఖిల్, తొండల అనిల్, ఏలెందర్, సత్తయ్య, శ్రీకాంత్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూరు(ఎం), మార్చి 24( మనం న్యూస్):** అనారోగ్యంతో మృతి చెందిన మండల పరిషత్ కార్యాలయ స్వీపర్ ఎలిమినేటి యాదయ్య పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన స్థానిక ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ వారి సేవలను గుర్తు చేస్తూ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 20 వేల రూపాయల నగదు ఆర్థిక సహకారాన్ని అందించారు. వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల ఎంపిడిఓ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహించిన జ్ఞానప్రకాష్, ప్రస్తుత సుపరిండెంట్ జాకబ్ మార్టిన్, రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి తదితరులు ఉన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ రఫీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు పాల్గొన్న జర్నలిస్ట్ నాయకులు

**భువనగిరి, మార్చి 24 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ సీనియర్ జర్నలిస్టు కిరణాలు స్టాఫ్ రిపోర్టర్ మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో వారి నివాసంలో ఆదివారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఇఫ్తార్ విందులో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానుర్ బాబా మరియు మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మమ్మద్ ఇంతియాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సారి కూడ పవిత్ర రంజాన్, మాసం ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే ప్రత్యేక ప్రార్ధనల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్. కాజా ఫసిద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, రిపోర్టర్ ఇసాక్, డిసిసి జిల్లా కార్యదర్శి మహమ్మద్ మజ హర్, మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ షఫీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లోకసభ అభ్యర్థి క్యామా మల్లేష్‌ని అధిక మెజార్టీతో గెలిపించాలి



**ఆత్మకూర్(ఎం), మార్చి 24 (మనం న్యూస్):** లోక్ సభ ఎన్నికల బీ ఆర్ స్ పార్టీ అభ్యర్థి గా ఉద్యమనాయకుడు, బీసీ బిడ్డ, క్యామా మల్లేష్ కి అవకాశం ఇచ్చిన కేసీఆర్ కి కృతజ్ఞతలు ఆత్మకూరు బీఆర్ఎస్ మండల నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, రెండు లక్షల రుణమాఫీ, గృహలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలు, రెండు లక్షల రుణమాఫీ ఇప్పటివరకు అందని రైతుబంధు, రాష్ట్రంలో కరెంటు కోతలు, పంటలు ఎండిపోయి రైతులు బాధపడుతుంటే పట్టించుకోని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అదేవిధంగా ఉద్యమ నాయకుడు అయిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ జనరల్ పంజాల వెం కన్నగౌడ్ మాజీ రైతుబంధు మండల కోఆర్డి నేటర్ యాస ఇంద్రారెడ్డి, మాజీ రైతుబంధు జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, మాజీ మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిది శేఖర్ గౌడ్, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కోర వెంకన్న, మండల సీనియర్ నాయకులు సోలీపురం ఉపేందర్ రెడ్డి, సోలిపురం రామ్ రెడ్డి, కోరే బీరప్ప పాల్గొన్నారు.

# భారసకు వచ్చే నష్టము ఏమీ లేదు

- **బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు బాదేపల్లి పులిరాజుగౌడ్**



**చింతపల్లి మార్చి 23 (మనం న్యూస్):** భారసా లోని కొందరు నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీలు మారితే ఎలాంటి నష్టం లేదని బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు బాదేపల్లి పులిరాజు గౌడ్ అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశ చరిత్రలో అగ్రగామిగా నిలవడం జరిగిందన్నారు. వ్యక్తులు స్వార్థం కోసం రాజకీయాలు చేస్తే ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. లోక్సభ ఎన్నికల్లో మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# కౌన్సిలర్ ఆమెర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**నల్గొండ -మార్చు 24 (మనం న్యూస్):** నల్లగొండ పట్టణంలోని స్థానిక 45 వ వార్డు బర్కథ్ పురలో ఆమెర్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడమైనది ఇట్టి ఇఫ్తార్ కార్యక్రమానికి నల్లగొండ పట్టణ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి గారు మరియు బషీర్ మౌలానా గారు వైస్ చైర్మన్ రమేష్ గారు 43వ వార్డు కౌన్సిలర్ ఖలీల్ గారు కౌన్సిలర్ ఇబ్రహీం గారు కౌన్సిలర్ సమాద్ గారు కౌన్సిలర్ ఖాయ్యుంబేగ్ గారు కౌన్సిలర్ ఫాసహత్ అలీ బాబా గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదరి రవి గారు మరియు ఉమర్ గారు అంజద్ గారు మహమ్మద్ ఖలీల్ గారు తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి: చైర్మన్ గోపాల్



**చింతపల్లి మార్చి 23(మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ అంగిరేకుల గోపాల్ అన్నారు. శనివారం వెంకటేశ్వరనగర్ (మాల్) పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వంగూరు శ్యాంసుందర్ భక్తి కుసుమాలు అనే అంశంపై పుస్తకాన్ని రచించారు. చింతపల్లి మండలం గోడకొండ్ల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో భక్తి కుసుమాల పుస్తకాన్ని ఆవిష్కరించిన నేపథ్యంలో శ్యాంసుందర్ ను కమిటీ సభ్యులు శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో లిఆలయ ధర్మకర్తలు ఇడుకుల్ల సుచిత్ర రామ్మోహన్, వైద్యుల ప్రవీణ్ కుమార్ శర్మ, కడారి జంగయ్య, గ్యార ఉమా యాదయ్య, ముడిగ మల్లేశ్, పాలకుర్ల కృష్ణ, సురిగి వెంకటయ్య, బాదేపల్లి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.